# నవభూమి నల్లగొండ
అనుబంధం
27 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:2
www.epaper.navabhoomi.in




## కమ్యూనిజం వైపు
# ప్రపంచ దేశాలు



**వలిగొండ, నవభూమి, :** ప్రపంచ దేశాలు కమ్యూనిజం వైపు చూస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మండలకేంద్రంలో మంగళవా రం సీపీఎం జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వంకోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం కావాలంటున్నారని, భవిష్యత్ కమ్యూనిజానికి మంచి రోజులు రాబోయే కాలంలో ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహించే ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశంనుంచి గెంటివేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ వారితో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తోందన్నారు. మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగి న కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతిరెడ్డి, యాదగిరి, సైదులు, వెంకటేశం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## 10 జీపీఏ తెచ్చుకున్న ప్రభుత్వ
# విద్యార్థులందరికీ సైకిళ్లు

**భువనగిరి నవభూమి, :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ పదో తరగతిలో 10 జీపీఏ తెచ్చుకున్న విద్యార్థులందరికీ సైకిళ్లు బహుమతిగా ఇచ్చి, వారి తల్లిదండ్రుల ను సన్మానిస్తానని కలెక్టర్ హనుమంతరావు అన్నా రు. పదో తరగతి పరీక్షల పై ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు మంగళవారం భువనగిరిలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. పరీక్షల భయాన్ని వీడితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమన్నారు. ఏడాదిపాటు నేర్చుకున్న పాఠ్యాంశాలను పరీక్షల ముందు మరోసారి ఇష్టంతో చదివి శ్రద్ధగా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల ముందు పత్యేక ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ గంగాధర్, డీఈవో కె.సత్యనారాయణ పరీక్షల సన్నద్ధత, పరీక్షల నిర్వహణ తీరుపై వివరించారు. జిల్లా అధికారులు యాదయ్య, వసంత కుమా రి, మందడి ఉపెందర్ రెడ్డి, ఏఎసడబ్ల్యూవో తారాబాయి, హెచ్‌డబ్ల్యూఓఎస జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మాన్యూల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.వలిగొండ: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించారు. సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి తదితరు లు ఉన్నారు.రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ మత సామరస్యానికి ప్రతీ క రంజాన్ అని, ఈ పండుగకు అన్ని ఏర్పాట్లు చే యాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. రం జాన్ మాసం ప్రారంభం సందర్భంగా శాంతి సంఘం సమావేశాన్ని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించా రు. రంజాన్ మాసం కోసం సంబంధిత శాఖలకు కే టాయించిన అధికారులు తమ విధులను సమన్వయంతో నిర్వహించాలన్నారు. భువనగిరి జోన్ డీసీపీ రాజేషచంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ఏసీపీ రాహుల్‌రెడ్డి, జిల్లా రవాణాధికారి సాయిక్రిష్ణ, డీఎంహెచ్‌వో మనోహర్, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## రైతుల ఆత్మహత్యలు
# నిత్యకృత్యమయ్యాయి

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



**తుర్కపల్లి, నవభూమి, :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో అప్పులబాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మంద రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను ఆమె మం గళవారం పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. అన్నం పెట్టే రైతు నేలమీద లేకపోతే భవిష్యత్‌లో కరు వు కాటకాలతో అల్లాడిపోయే ప్రమాదముందన్నారు. రాష్ట్రంలో అధికారుల లెక్కల ప్రకారం 434 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అధికారుల దృష్టికి, బయటకు రాని రైతు ఆత్మహత్యలు ఇంకా ఎన్నో ఉన్నాయన్నా రు. కేసీఆర్ ప్రభుత్వం రైతును రాజును చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మనోధైర్యానిచ్చే ప్రయత్నం చేయాలని, రైతుల అవసరాలను తీర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నెపురెడ్డి నరేందర్‌రెడ్డి, శాగర్ల పరమేశ్, మాజీ సర్పంచ్‌లు నాంసాని సత్యనారాయణ, వీరంతల గోవిందాచారి, ఇమ్మడి మల్లప్ప, మాజీ ఎంపీటీసీలు పలుగు ల నవీన్‌కుమార్, తలారి శ్రీనివాస్, యాకుబ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలతో
# ఆలయాలకు పోటెత్తిన భక్తులు



## మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు







**కోదాడ ఫిబ్రవరి 26(నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా బుధవారం ఉదయం నుంచి జరిగిన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు పంచామృతాలు, పళ్ళ రసాలు సుగంధ ద్రవ్యాలు నదీ జలాలతో నవ కలశ అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచసూక్త హెూమాలు రుద్ర హెూమం నవగ్రహ హెూమాలు జరిగాయి. దేవాలయ చైర్మన్ యాదాద శ్రీనివాసరావు మీనా, యధా హనుమంతరావు ప్రమీల దంపతులు స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని, అమ్మవారిని కళ్యాణ మూర్తులుగా ముస్తాబు చేశారు. దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ప్రవరాఖ్యశర్మ వేద మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు గుండపనేని వెంకట సత్యనారాయణ, చిల్లా వెంకటేశ్వర్లు, నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, వీరబాబు మధు సత్యనారాయణ, ఏడుకొండలు, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ త్రీ కుటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**పెన్ పహాడ్ మండలం 26 (నవభూమి)** మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీ త్రికుటేశ్వరాలయనికి మహాశివరాత్రి రోజున ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్ దర్శించుకుని పూజ నిర్వహించారు ఉత్సవ కమిటీ వారు ఘనంగా సత్కరించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజల, పెద్దల సహకారంతో విజయవంతం చేయాలని ఆయన కోరినారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రత్యేక దేవాలయానికి నిధులు మంజూరు చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాగుల పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి రావుల రాంబాబు గోలి రాంరెడ్డి బయలు గణేష్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



### మహాశివరాత్రి వేడుకలతో

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు









**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 26:-** మిర్యాలగూడ పట్టణంలో బోటింగ్ పార్కులోని చాయ రామలింగేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబదేవి సమేత మల్లికార్జునస్వామి ఆలయం ( శివాలయం)లో లోక కళ్యాణం కోసం స్వామి వారికి నిర్వహించే శాంతి కళ్యాణ మహెూత్సవం ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస క్రమంలో దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం తెల్లవారుజామునుండి అభిషేకాలు ప్రారంభమయ్యాయి, రాత్రి ఏడు గంటల నుండి ఆంధ్ర నాట్యమండలి వారి ప్రదర్శన కార్యక్రమం నటరాజ సంగీత కళా పీఠం శివాలయం నాట్య గురు భూషణ్ మారెళ్ళ వేణుగోపాలశర్మచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. రాత్రి 10-30 గంటలకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబదేవిసమేత శ్రీ మల్లికార్జునస్వామి వారి కళ్యాణం శివాలయం అర్చకులు వెల్లటూరి అంజిబాబు, ఉమా మహేష్, పురోహిత మిత్ర భైరవభట్ల లక్ష్మీనారాయణ శర్మచే నిర్వహించబడ్డాయి. కన్నుల పండుగగా నిర్వహించిన కళ్యాణ మహెూత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు తిలకించారు, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని శివాలయాలలో భక్తులు పోటెత్తారు. ప్రసిద్ధ కృష్ణా మూసి నదుల సంగమ క్షేత్రం వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణనదీ తీరం వెంట బౌద్ధంపాడులో ఉన్న శివ పంచాయతన ఆలయాలు, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవాలయం, మిర్యాలగూడ పట్టణంలో ఉన్న శివాలయాలను భక్తులు సందర్శించారు. కృష్ణనది తీరంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అడవిదేవులపల్లి మండలంలో తెలుగు రాష్ట్రాలలో అరసవెల్లి తర్వాత సూర్యదేవాలయం పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకున్నారు. రెండు క్షేత్రాలకు బస్సు, రైల్లలో చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని సౌకర్యాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎల్ఈడి లైట్లు బహూకరణ అభినందనీయం



**పెన్‌పహాడ్ ఫిబ్రవరి 26( నవభూమి)** మండల పరిధిలోని నాగులపహాడ్ శివాలయలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో లైటింగ్ కొరకు పదివేల రూపాయల తో కూడిన ఎల్ఈడి లైట్లను నాగుల పహాడ్ గ్రామానికి చెందిన ఎలుక సైదులు మమత దంపతులు శివాలయానికి పదివేల విలువగల లైట్లను ఆలయ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా ఎలుక సైదులు మమత దంపతులు మాట్లాడుతూ నాగులపహాడ్ శివాలయానికి ఎల్ఈడి లైట్లు బహూకరించే అవకాశం రావడం మాకు ఎంతో పుణ్యఫలమని శ్రీ త్రికుంటేశ్వర దేవత మూర్తుల ఆశీర్వాదాలు మాపై ఉండాలని వారు దేవతమూర్తులను కోరుకున్నారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు జానకి రాములు గౌడ్, సంకరమద్ది నిరంజన్ రెడ్డి ,బూరుగు అంజయ్య, సంకరమద్ది దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పూజల్లో పాల్గొన్న ప్రముఖులు



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 26:-** మహాశివరాత్రి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో బుధవారం ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి భార్గవ్, రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, రమేష్ లు నిర్వహించారు.



